


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

మంగళవారం 3 ఫిబ్రవరి 2026 పేజీలు 8


## మున్సిపల్ ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్రశేఖర్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
మున్సిపల్ ఎన్నికల విధులను పిఓ, ఏపీఓలు సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్ లో మున్సిపల్ ఎన్నికల పిఓ, ఏపీవో ల కు ఉద్దేశించి ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఇచ్చే మెటీరియల్ , బ్యాలెట్ బాక్స్ ల సీలింగ్ ప్రిసైడింగ్ అధికారుల డైరీ, బ్యాలెట్ పేపర్ ఎకౌంటు ఏజెంట్ల సమక్షంలోనే బ్యాలెట్ బాక్సుల ను తెరవడం, తర్వాతఉదయం 7గంటలకు పోలింగ్ స్టార్ట్ చేయడం తదితర అంశాలపై కలెక్టర్ పిఓ ఏపిఓలకు వివరించారు. పోలింగ్ కేంద్రంలోకి ఓటర్లను గుంపులు గుంపులుగా అనుమతించకుండా క్యూ పద్ధతిలో వరుస క్రమంలో వచ్చే విధంగా పంపించాలని చెప్పారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతం టీ పోల్ లో అప్లోడ్ చేయాలని, పోలింగ్ కేంద్రంలోకి వాటర్ బాటిళ్లు, బ్యాగ్, మొబైల్, ఇంకు ప్యాడ్ వంటివి అనుమతించవద్దని, మీడియా ప్రతినిధులకు పోలింగ్ కేంద్రంలోకి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. 100 మీటర్ల అవతల వెహికల్స్ పార్కింగ్ చేసుకోవాలని, పోలింగ్ కేంద్రం వద్ద మెడికల్ టీమ్స్, వీల్ చైర్, అంగన్వాడీల సహాయకులు ఉంటారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల జిల్లా పరిశీలకులు, రాష్ట్ర ఎస్ సి ఈ ఆర్ టి సంచాలకులు జి. రమేష్ , గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, డిఈఓ బిక్షపతి ,ట్రైనింగ్ నోడల్ అధికారి, చేనేత , జౌళి శాఖ సహాయ సంచాలకులు ద్వారాక్,మాస్టర్ ట్రైనర్లు ఈశిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ.ప్రభుత్వ ఉద్యోగులు,ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసే ఔట్ సోర్సింగ్ , కాంట్రాక్టు, రిసోర్స్ పర్సన్స్ , ఉద్యోగులు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎట్టి పరిస్థితుల్లోనూ రాజకీయ పార్టీలు లేదా అభ్యర్థుల తరఫున ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనరాదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ ఉద్యోగులు తిరగడం, ప్రచారం చేయడం, రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని అన్నారు.అలాంటి చర్యలు గుర్తించినట్లయితే సంబంధిత ఉద్యోగులపై ఎన్నికల నియమావళి ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ఏసీబీ వలలో గుర్రంపోడ్ ఆర్ఐ

### భూమి వివరాల నమోదుకు
### రూ. 2.20 లక్షలు డిమాండ్
### తొలి విడతగా రూ. 20 వేలు తీసుకుంటూ
### రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన వైనం



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** భూమి రికార్డుల పునరుద్ధరణ కోసం లంచం డిమాండ్ చేసిన రెవెన్యూ అధికారి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కారు. నల్ల గొండ జిల్లా గుర్రంపోడ్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) మహమ్మద్ అబ్దుల్ హకీమ్ సోమవారం రూ. 20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఉట్లపల్లి గ్రామానికిచెందిన షేక్ గోరో మియా కు సంబం ధించిన సర్వే నెం. 225/6లో గల 1.15 ఎకరాల భూమి వివరాలు ఆన్‌లైన్ 1-బి రిజిస్టర్ (ఆర్ ఓ ఆర్ ) నుండి తొలగించబడ్డాయి. వీటిని తిరిగి పునరుద్ధ రించేందుకు అవసరమైన ఫైల్‌ను ప్రాసెస్ చేసి తహసీల్దార్‌కు పంపేందుకు ఆర్ఐ హకీమ్ రూ.2,20,000 లంచం డిమాండ్ చేశారు. అంత పెద్ద మొత్తాన్ని ఇచ్చుకోలేక బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.ఏసీబీ అధికారుల సూచన మేరకు బాధితుడు సోమవారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మొదటి విడతగా రూ. 20,000 నగదును ఆర్ఐకి అందజేస్తుండగా, అప్పటికే మాటువేసిన ఏసీబీ బృందం ఆయనను చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారు. (మిగతావార్త 2వ పేజీలో)

## బాలల వికాసానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి





**ఆపరేషన్ స్మైల్ విజయవంతం..**

**- 176 మంది బాలల గుర్తింపు.. 79 కేసులు నమోదు**

**- బాలల రక్షణకోసం నిరంతర తనిఖీలు నిర్వహిస్తాం**

**- బాలలను వెట్టిచాకిరికి గురిచేస్తే చర్యలు తప్పవు: ఎస్పీ నరసింహ**

**సూర్యాపేట క్రైం, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ .వెట్టి చాకిరి కి, నిరాదరణకు గురైన బాలబాలికలకు, తప్పిపోయి వచ్చిన బాలలను గుర్తించి సంరక్షించడం లో బాగంగా ప్రతి సంవత్సరం జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్, జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని ఎస్పి నరసింహ ఐపిఎస్ అన్నారు, జిల్లాలో జనవరి నెలలో నెలరోజుల పాటు జిల్లా పోలీసు, జిల్లా యంత్రాంగం, జిల్లా సంక్షేమం, బాలల రక్షణ, లేబర్, రెవెన్యూ, హెల్త్ మొదలగు డిపార్ట్మెంట్ ల అధికారుల సమన్వయంతో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంను పగడ్బందిగా నిర్వహించామని తెలిపినారు. ఆపరేషన్ స్మైల్ పూర్తయిన సందర్భంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయం నందు సమావేశం నిర్వహించి స్మైల్ కార్యక్రమంలో బాగా పని చేసి ఎక్కువ పిల్లలను సంరక్షించడంలో కృషి చేసిన సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా నిరాదరణకు, వెట్టిచాకిరీ గురవుతున్న 176 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రులకు, సమరక్షులకు క్షేమంగా అప్పగించడం జరిగినదని అన్నారు. వీరిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు 56 మంది బాలలు ఉండగా వీరిలో , 49 మంది బాలురు, 7 గురు బాలికలు ఉన్నారు, అలాగే ఇతర రాష్ట్రాలకు చెందిన వారు 120 మంది బాలలు ఉండగా వీరిలో, 80 మంది బాలురు, 40 మంది బాలికలు, ఉన్నారు అని ఎస్పీ తెలిపినారు. అధికారుల పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా రెస్క్యూ టీమ్స్ వివిధ ప్రదేశాల్లో వీరందరినీ గుర్తించి వీరికి రక్షణ కల్పించడం జరిగినది అన్నారు. ఆపరేషన్ స్మైల్ ఉద్దేశ్యాన్ని, లక్ష్యాన్ని చేరేలా సిబ్బంది అందరూ బాగా పని చేశారు, బాలకార్మిక వ్యవస్థ సమూలంగా నిర్మూలించి బాలల వికాసానికి ప్రతిఒక్కరూ తోడ్ప డాలని అన్నారు. భాలల రక్షణలో పోలీసు తనిఖీలు నిరంతరంగా నిర్వహిస్తామని అన్నారు. బాలల వికాసానికి, బంగారు భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి అని కోరినారు. వెట్టిచాకిరి గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. రెస్క్యూ ఆపరేషన్స్ ద్వారా 176 మంది పిల్లలను గుర్తించడంలో బాగా పని చేసిన పోలీసు సిబ్బంది, జిల్లా బాల రక్షణ అధికారులను, వివిధ శాఖల సిబ్బంది అందరినీ అభినందిస్తున్నాను అని ఎస్పి నరసింహ ఐపీఎస్. తెలిపినారు. చదువుతో మంచి భవిష్యత్తు ఉన్నది అనే విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించాలి,ప్రభుత్వాలు ఉచిత వసతితో, కూడిన విద్యను అందిస్తున్నాయి. పిల్లలను ఉన్నత చదువులు చదివించి వారికి బంగారు భవిష్యత్తును అందించాలి అని తల్లిదండ్రులకు ఎస్పి విజ్ఞప్తి చేశారు. అలవాటు గా ఇలాంటి నేరాలకు పాల్పడితే అలాంటివారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ సమావేశం నందు అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి రవి, జిల్లా సంక్షేమ అధికారి నరసిం హారావు, పోలీస్ ఐటి అర్ఎస్ఐ రాజశేఖర్, చైల్డ్ సంరక్షణ అధికారులు రవి, నాగుల మీరా, స్మైల్ బృందం ఎస్ఐ మల్లేశం, ఏఎస్ఐ వెంకన్న, సిబ్బంది ఉన్నారు.

# అన్నంలో గుట్కా ప్యాకెట్ ఘటనపై తీవ్ర ఆందోళన

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్** :మహాత్మా గాంధీ యూనివర్సిటీలో విద్యార్థుల భోజనంలో గుట్కా ప్యాకెట్ బయటపడిన ఘటన తీవ్ర ఆగ్రహానికి దారి తీసిందిఉదయం జీరా రైస్‌లో గుట్కా ప్యాకెట్ రావడం విద్యార్థుల ఆరోగ్య భద్రతపై పెద్ద ప్రమాదంగా మారిందని ఏబీవీపీ నాయకులు మండిప డ్డారు.గతంలో కూడా అన్నంలో క్రిమికీటకాలు బయటపడిన సంఘటనలు ఉన్నప్పటికీ యూనివర్సిటీ యాజమాన్యం, ముఖ్యంగా వైస్ ఛాన్సలర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ నాయకులు గిన్నెలతో యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద బైఠాయించి తీవ్ర నిరసన తెలిపారు.విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా వ్యవహరిస్తున్న యూనివర్సిటీ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏబీవీపీ, ఎం జి యు, అధ్యక్షులు హనుమాన్ చారి మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం కంటే యాజమాన్యానికి విద్యార్థుల హాజరు శాతం ముఖ్యమని పునరావృత మవుతున్న ఘటనలపై వైస్ ఛాన్సలర్ స్పందించకపోవడం దారుణం అని ఆయన అన్నారు.వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకొని, నాణ్యమైన ఆహారం అందించే వరకు వ ఆందోళనఆగదు అని హెచ్చరించారు.సుమారు మూడు గంటల పాటు జరిగిన ఆందోళనతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.. అనం



తరం పోలీసులు జోక్యం చేసుకొని వైస్ ఛాన్సలర్‌ను పిలిపించగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు తాత్కాలికంగా ఆందోళన విరమించారు.అయితే హామీలు అమలు కాకపోతే మరింత భారీ స్థాయిలో ఉద్యమం చేపడతామని ఏబీవీపీ నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ఛత్రపతి, మోహన్,సుధీర్, అజయ్, సతీష్, శంకర్,సూర్య,విజయ్,వెంకటేష్, మౌనేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న సుధాకర్ నాయక్



**తుర్కపల్లి , మేజర్ న్యూస్:** తుర్కపల్లి మండలం బద్దు తండాకు చెందిన మాడోత్ సుధాకర్ నాయక్ ఆదివారం తుర్కపల్లి మండలం నుండి పని నిమి త్తం కారులో వరంగల్ కు వెళ్తున్న క్రమంలో జనగాం జిల్లా స్టేషన్ ఘన్పూర్ కు చెందిన సముద్రాల వెంకటయ్య కుటుంబ సభ్యులకు లిఫ్ట్ ఇచ్చినట్టు తెలిపారు.వారు దిగిపోయే సమయంలో తమ బ్యాగులో ఉన్న ఐదు కులాల బంగారు ఆభరణాలు ,70తులాలవెండి కారులోనే మర్చి పోయి వెళ్లారు. అది తెలుసుకున్న సుధాకర్ నాయక్ స్టేషన్ఘన్పూర్ కి వెళ్లి వారికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా బంగారం పోగొట్టుకున్న బాధిత కుటుంబ సభ్యులు అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

**సుధాకర్ నాయక్ ను సన్మానించిన సూర్య పత్రిక జిల్లా ఇంచార్జ్ ..**
మానవత్వం చాటుకొని పోగొట్టుకున్న బంగారాన్ని బాధిత కుటుంబానికి అందజేసిన సుధాకర్ నాయక్ ను తుర్కపల్లి మండల కేంద్రంలో సోమవారం సూర్యా పత్రిక జిల్లా ఇన్చార్జ్ అంబటి చెన్న కిష్టయ్య ఘనంగా సన్మా నించారు .ఈ కార్యక్రమంలో తరుణి శ్రీహరి, చాగంటి మహేష్, మెరుగు అశోక్, కొత్త ప్రణీత్ రెడ్డి, బేతాళ హరిబాబు పెండెం బాలరాజు, రాళ్ల బండి సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## నిరసన తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

**కనగల్, మేజర్ న్యూస్:**
మాజీ సీఎం కల్వకుంట చంద్రశేఖర రావు పై కాంగ్రెస్ వారు చేసిన ఆరోపణలు చేసినందుకు గాను మండలంలోని 31 గ్రామపంచాయతీలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను తగలబెట్టి నిరసన కార్య క్రమాలు చేపట్టారు. మండల కేంద్రమైన కనగల్ రహదారిపై టిఆర్ ఎస్ నాయకులు బటాయించి రేవంత్ రెడ్డి దగ్ధం చేసి రాస్తారోకో నిరసన కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల పార్టీ అధ్య క్షుడు,యాదయ్య , మాజీ ఎంపీపీ కరీం పాషా తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డికి పరిపాలన సాధ్యం కాక తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చి పెట్టిన కేసీఆర్ ను విమర్శించడం సబబు కాదన్నారు పనిగట్టుకుని కాంగ్రెస్ నాయకులు లేని పోని కేసులు పెడుతూ బెదిరింపులకు గురి చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులకు పని లేక టిఆర్ఎస్ నాయకులపై విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాలకూరి సైదులు గౌడు. గ్రామ శాఖ అధ్యక్షుడు దోమలపల్లి యాదగిరి, వార్డు మెంబర్ మహమ్మద్ అస్లాముద్దీన్, ఏటిల్లి శంకర్ నాథ్, శిరసాల కిషన్, మహమ్మద్ అక్రమ్, రాయల గిరి పాల్గొన్నారు.

## ఎమ్మార్సీకే అంకితమైన మండల విద్యాధికారి..!

**భీమనపల్లి పాఠశాలకు వెళ్లకుండా నిర్లక్ష్యపు డ్యూటీలు...**




**మర్రిగూడ ,మేజర్ న్యూస్:** మండల విద్యాధికారి అనేది మండల స్థాయిలో విద్యా వ్యవస్థను పర్యవేక్షించే ముఖ్యమైన అధికారి. ప్రభుత్వ పాఠశాలల నాణ్యతను మెరుగుపరచడం, విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా చూడడం ఆయన ప్రధాన లక్ష్యం. భీమనపల్లి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులుగా ఉన్న ఆయనకి ఫుల్ అడిషనల్ చార్జ్ ఎంఈఓ గా గత 2024 అక్టోబర్ నెలలో జిల్లా విద్యాధికారి నియమించారు. డ్రాయింగ్ డిస్బొస్మెంట్ ఆఫీసర్ భీమనపల్లి ప్రధాన ఉపాధ్యాయులుగా జీతం పొందుతున్నారు. ప్రతిరోజు ఉదయం పోస్టింగ్ ప్లేస్ పాఠశాలకు హాజరై పాఠశాలను పర్యవేక్షించి తాత్కాలిక హెడ్మాస్టర్ బాధ్యతలను అక్కడ ఉన్న సీనియర్ ఉపాధ్యాయునికి అప్పగించిన అనంతరం ఫుల్ అడిషనల్ చార్జ్ ఎంఈఓ గా విధులు నిర్వర్తించాలని జిల్లా విద్యాధికారి బిక్షపతి గతంలో మర్రిగూడ ను సందర్శించిన సమయంలో పేర్కొన్నారు. భీమనపల్లి పాఠశాలకు ప్రతిరోజు వెళ్లకుండా మండలంలో ఏదో ఒక పాఠశాలను సందర్శించి ఎమ్మార్సీకే పరిమితమయ్యారు మండల విద్యాబాసు. సృజనాత్మకత విద్యలో ఉపాధ్యాయులకు సూచనలు ఇవ్వాల్సిన మండల విద్యాధికారి నిర్లక్ష్యపు డ్యూటీలు సరికాదని విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొంటున్న పరిస్థితి నెలకొంది.

## 26 వ వార్డులో మాజీ ఎమ్మెల్యే పైళ్ల ప్రచారం



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సోమవారం భువనగిరి మున్సిపాలిటీలోని 26 వ వార్డ్ లో ఇంటిం టి ప్రచారం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి బిఆర్ఎస్ పార్టీ 26వ అభ్యర్థి చీమల రాజును గెలిపించాలని 26వ వార్డు ప్రజలను కోరారు ఈ కార్యక్రమం లో మాజీ చైర్మన్ ఎనబోయినా ఆంజనేయులు టౌన్ అధ్యక్షుడు ఆబోతుల కిరణ్ కుమార్ పట్టణ సెక్రటరీ రచ్చ శ్రీనివాస్ వార్డ్ ఇంచార్జి సురేపల్లి రమేష్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబెర్ కంచనపల్లి నర్సింగ్ రావు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ సిపిఎం పట్టణ సెక్రటరి మాయ కృష్ణ వార్డ్ అధ్యక్షుడు దండు కృష్ణ గగంధమల్ల మాతయ్య దండు గిరి కార్యకర్తలు, వార్డ్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కోదాడ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరాలి

**35 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులే విజయ ఢంకా మోగించాలి.**
**రికార్డు మెజారిటీ తో 31వ వార్డు కౌన్సిలర్**
**కుసుమ బాబు ను గెలిపించాలి**
**ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి.**
**31 వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంప్రారంభం**



**కోదాడ, మేజర్ న్యూస్ :** కోదాడ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరాలనీ కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి అన్నారు. సోమ వారం కోదాడ మున్సిపల్ పరిధిలోని 31వ వార్డు లో స్థానిక వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయం ప్రారంభించి మాట్లాడారు. 35 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులే విజయ ఢంకా మోగించాలన్నారు. కార్యకర్తలు పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు.స్థానిక 31వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు ను రికార్డు మెజార్టీ తో గెలిపించాలన్నారు.పార్టీ అభ్యర్థుల గెలుపు కు కృషి చేసే వారందరికీ తప్పక గుర్తిస్తాం అన్నారు. మంత్రి ఉత్తమ్ గాని, తాను కానీ పార్టీ గెలుపు కోసం కృషి చేసే ప్రతి నాయకుడిని, కార్యకర్త కు అన్యాయం చేయం అన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ పట్టణంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీలో 14వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిదేశీ లక్ష్మీ ముత్తయ్య ఆధ్వర్యంలో సుమారు 20 మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి గురువారం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో బి ఆర్ ఎస్ లో చేరారు.అనంతరం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ బీఆర్ఎస్ పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎస్.కె నహీ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి యాదగిరిని గెలిపించాలి




**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ 4 వ వార్డు కౌన్సిలర్ సిపిఎం పార్టీ అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరిని గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అన్నారు .సోమవారము నాలుగో వార్డులో వారు ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ కేంద్రంలోని పలు సమస్యల పైన నిరంతరం అధ్యయనం చేస్తూ ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరిని గెలిపించాలని వారు కోరారు .ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి ,మండల కార్యవర్గ సభ్యులు మంచాల మధు ,పట్టణ కమిటీ సభ్యులు బుగ్గల లక్ష్మయ్య ,నాయకులు నల్ల బాలయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాల పఠనం జీవితాన్ని మార్చేస్తుంది

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు.



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో మరో గ్రంథాలయ ఉద్యమ బస్సు యాత్ర సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావుమాట్లాడుతూపుస్తకాలుజీవితాలను మారుస్తాయి, కనుక విద్యార్థి దశ నుంచే విద్యార్థులు విజ్ఞాన సంబంధమైన పుస్తకాలు కథలు పుస్తకాలు చదవడం ద్వారా విజ్ఞానవంతులు అవుతారని అన్నారు. తమ తెలివిని పెంపొందించుకోవడానికి రోజు ఓ పిరియడ్ బడిలో ఇతర పుస్తకాలను చదవడం, అడిగి తెలుసుకోవడం దాని ద్వారా జీవితంలో ఎదురయ్యే సమస్యలని జీవితంలో ఎదుగుదలకు ఉపయోగపడే టువంటి అవకాశం ఉంటుంది అన్నారు. చైర్మన్ కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ డిజిటల్ పాఠాలు కంటే పుస్తక పట్టణం ద్వారానే విద్యార్థులు సామాజిక విజ్ఞానాన్ని త్వరగా సులభంగా నేర్చుకుంటారని ప్రతి పాఠశాల లో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు పుస్తక పట్టణం అలవాటు చేయాలని, మరో గ్రంథాలయ ఉద్యమ రూపకర్త చైర్మన్ కస్తూరి ప్రభాకర్ తెలిపారు.కార్యక్రమానికి అధ్యక్ష త వహించిన రాయపూడి వెంకటేశ్వరావు మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమ బస్సు యాత్ర హైదరాబాద్ నుంచి అమరావతి వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జయహో అనే పుస్తకాన్ని ఆవిష్కరించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎంఈఓ సలీం షరీఫ, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ, పందిరి నాగిరెడ్డి, ముత్తవరపు రామారావు, రవికుమార్, విజయ, రాము, రామ నరసయ్య, గంధం బంగారు, కృష్ణమూర్తి జగన్మోహన్, బడుగుల సైదులు, ఖజామియా, సేకు శ్రీనివాసరావు, జి ఎల్ ఎన్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణంలో పాల్గొన్న గోలి పింగల్ రెడ్డి



**బీబీనగర్,మేజర్,న్యూస్:** మండలంలోని గొల్లగూడెం గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఉప్పాలంచి శ్రీకాంత్,గ్రామ సర్పంచ్ మాధవి కుమార్ యాదవ్,ఉపసర్పంచ్ యాస బాలకృష్ణ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్,రమేష్ యాదవ్,వార్డ్ సభ్యులు నరహరి,వెంకటేష్, సత్యనారాయణ, మహేందర్ రెడ్డి,వినోద్ నాయక్,పల్ల భాస్కర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు జశ్వంత్ రెడ్డి ,దేశం విజయ్, చందు యాదవ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## పురస్కారం అందుకున్న అర్చకులు



**మునుగోడు,మేజర్ న్యూస్:** తమిళనాడు రాష్ట్రం తిరుకోవిళూర్ పట్టణంలో విశ్వం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 8వ అంతర్జాతీయ ఆధ్యాత్మిక జ్యోతిష సదస్సు--2026 మరియు అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకుల ఆహ్వానం మేరకు మునుగోడు ప్రాచీన శివరామ క్షేత్ర ఆలయ శివశక్తి పీఠం అర్చకులు పాల్గొన్నారు. ఆధ్యాత్మిక సేవలు, జ్యోతిష రంగం లో తమకు ఉన్న అనుభవం, సామర్థ్యం, సేవాభావాన్ని గుర్తించిన నిర్వాహకులు మునుగోడు శివశక్తి పీఠం సభ్యులు అయిన శ్రీరామోజు మహేశ్వరచార్యులు,బొల్లోజు శ్రీకాంతాచార్యులు,తిరందాసు ప్రవీణ్ కుమార్ లకు పురస్కారాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికత ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడంలో ఇలాంటి సదస్సులు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. కార్యక్ర మంలో దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక గురువులు,జ్యోతిషనిపుణులు పాల్గొన్నారు.

## మందడి సైదిరెడ్డికి పరామర్శ



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి తండ్రి మందడి సదాశివ రెడ్డి ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు బిఆర్ఎస్ నాయకులు సోమవారం నాడు నల్లగొండలోని సైదిరెడ్డి నివాసానికి వెళ్లి సదాశివ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మందడి సైదిరెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి, మునుకుంట్ల రాజేష్ రెడ్డి, వేముల యాదయ్య, మేక రఘుపతి రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు మక్కపల్లి గ్రామ సర్పంచ్ ఆందోళన శ్రీను, అందుగుల స్వరణ్ ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రచారానికి శ్రీకారం చుట్టిన కోడి సుష్మ వెంకన్న



**చండూర్, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ లోని 7వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా బరిలోకి దిగిన వార్డు అభ్యర్థి కోడి సుష్మ వెంకన్న నేడు తన ఎన్నికల ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించారు. ఏ కార్యం మొదలుపెట్టినా దైవ ఆశీస్సులు ముఖ్యమని భావించి, ముందుగా స్థానిక ఉమామహేశ్వరం మరియు శివాలయం దేవాలయాలలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దేవుని ఆశీస్సులు తీసుకొని, కార్యకర్తలు మరియు అభిమానుల నడుమ 7వ వార్డులో ఇంటింటి ప్రచారాన్ని మొదలుపెట్టారు. ఈ సందర్భంగా కోడి సుష్మ వెంకన్న మాట్లాడుతూ.. వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి, వార్డు సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలందరూ తనను ఆదరించి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోడి గిరిబాబు , సీనియర్ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేస్తా



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మున్సిపల్ 6వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని 6వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంజి జయమ్మ గణేష్ ఓటర్లను కోరారు. సోమవారము పురపాలక కేంద్రంలోని ఆరవ వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనను వార్డు అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. పట్టణాలు గ్రామాలు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి చెందుతున్నాయని, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజాపాలన ను అందిస్తుందని అన్నారు. పోచంపల్లి మున్సిపాలిటీకి అనేక నిధులను కేటాయించి పోచంపల్లి మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుందన్నారు. 6వ వార్డులో మౌలిక వసతులు సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేసేందుకు కృషి చేస్తానన్నారు.తనకు ఒక్క అవకాశం ఇచ్చి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తడక రమేష్, తాటి నరసింహ ,కొండ శివ, ప్రవీణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపవాస పండుగలు




**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:** హోరేబ్ పెంతుకోస్తు మినిస్ట్రీస్ పెద్దమనిగల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 17వ,వార్షిక అద్భుత మనోహర ఉపవాస పండుగలు గత 12 రోజులు నుండి ప్రారంభమై ఆదివారంతో ముగించబడ్డాయి.ఈ పండుగలలో వందలాది మంది విశ్వాసులు పాల్గొని యేసు ప్రభు వు యొక్క దీవెనలు పొందుకున్నారు. వీరిని ఉద్దేశించి మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు పాస్టర్ సునీలు కుమార్ మాట్లాడుతూ ఈ పండుగలు గత 17 సంవత్సరాలు గా జరుపుకుంటు వివిధ గ్రామాల,మండలాల, జిల్లాల నుండి పాల్గొంటు ప్రభువు యొక్క దీవెనలకు పాత్రులు అవుతున్నారు. భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్కరు శాంతి,సమాధానం, సంతోషంగా ఉండాలని ప్రార్థనలు చేసారు.ఉపవాసం అంటే దేవునితో మాట్లాడడం అని చెప్పారు.ఈ పండుగలలో వివిధ గ్రామాల సర్పంచులు కేతావత్ అంబాలి రవీం దర్ నాయక్,పులికంటి సుధాకర్,దూడబావోజీ,బాణావత్ జరవీం దర్,మాజీ ఎంపీటీసీ లోకాసాని కృష్ణయ్య, మురళీకృష్ణ, హేమ్లానాయక్,రజనికుమార్,ఏలిజర్ల శ్రీను,వార్డు మెంబర్లు, సంఘ సభ్యులు అయినటువంటి ఏసురత్నం,పాలరాజు, హోసన్నా,జగన్,డేవిడ్, స్టీఫెన్,శాంసన్, రాజు,రూబెన్, శాంతికుమార్, నాతనేలు,విశ్వసులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణోత్సవం



**కనగల్, మేజర్ న్యూస్:** మండలంలోని పగిడిపల్లి గ్రామంలో ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం వేద పండితుల మంత్రోత్సవాల నడుమ, డప్పు చప్పులు సన్నాయి మేళాలతో కళ్యాణ తంతును ఘనంగా నిర్వహించారు. కళ్యాణ పనికి పట్టు వస్త్రాలను తలంబ్రాలను సర్పంచ్ నాగవల్లి నాగమణి సైదులు అందజేశారు. పగిడిమర్రితోపాటు చుట్టుపక్క గ్రామ ప్రజలు కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. సాయంత్రం గ్రామంలో ఉత్సవ విగ్రహాల ఊరేగింపు నిర్వహించి రథోత్సవం జరిపారు. మహిళలు నీళ్లర బోసి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు మంగళవారం ఉదయం అగ్నిగుండాలో జరుగుతాయని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు గోలి జగాల్ రెడ్డి, గోలి నర్సిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సుంకిరెడ్డి వెంకటరెడ్డి , ఎర్ర మాద వెంకటరెడ్డి,ఇరుకుల్ల రవీందర్, కుక్కల శేఖర్ రెడ్డి, సింగం సత్తయ్య, అద్దంకి రవీందర్, సింగం సత్తయ్య, మల్లేష్, మహిళలు సునీత, నాగమణి, ఇందిర, అంజయ్య, కొత్త మాస్ ప్రభాకర్, ఇరుకుల్ల భరత్, సత్తిరెడ్డి, కోట్ల ఎంకన్న , సింగం శంకరయ్య,పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కనకదుర్గ అమ్మవారి వార్షికోత్స వేడుక

**గుర్రంపోడ్ మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ మండలంలోని జూనూతుల గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి ఎనిమిదో వార్షికోత్సవ వేడుకలను గ్రామ పెద్దలు శ్రీ కంచర్ల వేమన్ రెడ్డి గారు వేమన్ రెడ్డి కంచర్ల దామోదర్ రెడ్డి ఉప సర్పంచ్ కంచర్ల సంజీవరెడ్డి ఏఎస్ఐ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు బెహర సుబ్బారావు శివప్రసాద్ ఆలయ పూజారి శ్రీనివాసచార్యుల సమక్షంలో వార్షికోత్సవ పూజలను ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో భాగంగా భాగంగా మొదటి రోజు గణపతి పూజ హనుమాన్ సింధూర అభిషేకం స్వస్తి పుణ్యం వాసనం అనంతరము అమ్మవారికి అభిషేకము నూతన పట్టు వస్త్రాల అలంకరణ రెండవ రోజు చండ,గాయత్రి హోమ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అనంతరం అమ్మవారి యొక్క చీరల వేలంపాటను నిర్వహించబడింది రెండు రోజుల కార్యక్రమ అనంతరము మొదటిరోజు మాడూరి యామిని ప్రదీప్ రెడ్డి దంపతులు రెండవ రోజు కుంభం శ్రీధర్ రెడ్డి ప్రత్యూష దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కంచర్ల విజయేందర్ రెడ్డి కుంభం సుధాకర్ రెడ్డి కుంభం వెంకటేశ్వర్ రెడ్డి మాజీ



సర్పంచ్లు లింగంపల్లి వెంకటయ్య మరపాక సైదయ్య మాజీ ఉపసర్పంచ్ కూర సీనయ్య బొల్లం నరసింహ బొమ్మ నాగరాజు బొల్లం యాదయ్యబొల్లం కృష్ణ ఆదిరాల శీను ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గుర్రం యాదయ్య బుయ్యగిరి పెరుమళ్ళ శీను గ్రామ పెద్దలు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థులకు బీఫారంల అందజేత

యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:సోమవారం రోజు యాదగిరిగుట్ట మున్సిపాలిటీ ఎన్నికలలో పోటీచేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థులకు బీఫారంలు అందజేసిన మాజీ డిసిసిబిచైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రే వెంకటయ్య, ఇమ్మిడి రాంరెడ్డి, కౌడే మహేందర్, కల్లూరి రామచంద్రారెడ్డి, తోటకూర బీరయ్య, మిట్ట వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు. అభ్యర్థుల పేర్లు.. 1వ వార్డు మిట్ట నర్సింగ్, 2వ వార్డు పాపట్ల నరహరి, 3వ వార్డు కోల కావేరి, 4వ వార్డు రాచకొండ జ్యోతి, 5వ వార్డు మానుపాటి పరుశరాములు, 7వ వార్డు ఆరే జయమ్మ, 8వ వార్డు పేరబోయిన సత్యనారాయణ యాదవ్, 9వ వార్డు దండ బోయిన మమత అనిల్, 10వ వార్డు ఆవుల మమత సాయి, 11వ వార్డు సయ్యద్ బాబా, 12వ వార్డు కంసాని కీర్తి స్వామి.

## చౌటుప్పల్ పురపాలక కాంగ్రెస్ వార్డు కౌన్సిలర్ అభ్యర్థుల ప్రకటన

**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** పురపాలక రెండవ సాధారణ ఎన్నికలు 2026లో భాగంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చౌటుప్పల పురపాలక సమరంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను సోమవారం ప్రకటన చేశారు. 1వ వార్డు అభ్యర్థి కొసనం రాకేష్ రెడ్డి, 2వ వార్డు అభ్యర్థి సుర్వి మంజుల,3వ వార్డు అభ్యర్థి పల్లె లావణ్య, 4వ వార్డు అభ్యర్థి ఇప్ప వెంకటేష్, 5వ వార్డు అభ్యర్థి కొండూరి ధర్మేందర్,7వ అభ్యర్థి కాసర్ల మంజుల, 8వ వార్డు అభ్యర్థి బద్రి గాలయ్య, తొమ్మిదవ అభ్యర్థి మోగుదాల పావని, 10వ వార్డ్ అభ్యర్థి దేప రమ్య, 11వ అభ్యర్థి గోశిక వినయ్ కుమార్, పన్నేవాడు 12వ అభ్యర్థి పాక చిరంజీవి, 13వ అభ్యర్థి బత్తుల వాణి, 14 అభ్యర్థి ఉడుగు జ్యోతి, 15వ అభ్యర్థి అంతటి విజయలక్ష్మి, 16వ వార్డు అభ్యర్థి వెన్ రెడ్డి సంధ్య, 17 వార్డు అభ్యర్థి పస్తం మల్లమ్మ,18వ అభ్యర్థి గుగులోతు అరుణ, 19వ అభ్యర్థి పిల్లలమర్రి మధుసూదన్, 20వ వార్డు అభ్యర్థి మహమ్మద్ హన్నుబాయి.

## ఓటర్ స్లిప్పులను జాగ్రత్తగా పంపిణీ చేయాలి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బి ఎల్ఓ లు ఓటర్ స్లిప్పులను జాగ్రత్తగా పంపిణీ చేయాలని మిర్యాలగూడ మునిసిపల్ కమీషనర్, సహాయ ఎన్నికల అధికారి జి. శ్రీనివాస్ కోరారు. మునిసిపల్ సాధారణ ఎన్నిక లు -2026 ను పురస్కరించు కొనిసోమవారంమిర్యాలగూడ మున్సిపాలిటీ సమావేశం మందిరంలో బూత్ లెవెల్ ఆఫీసర్ -బిఎల్ఓ ల సమావేశంలో కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా ఇంటింటికి తిరిగి ఓటర్ స్లిప్పులను పంచాలన్నారు. ఆఫీస్ అవర్స్ లో సాయంత్రం ఐదు గంటల వరకు మాత్రమే పంచాలన్నారు. ఈనెల 7 వరకుఅందటికి ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయాలన్నారు. ఫీల్డ్ మీదికి పోయినప్పుడు మెప్మా ఆర్పిల, వార్డ్ ఆఫీసర్ సహాయము తీసుకోవాలన్నారు. అదేవిధంగా బల్ కుగా ఏ రాజకీయ నాయకునికి గాని ఎవరికి గాని ఓటర్ స్లిప్పులను పంచవద్దన్నారు. వార్డులో ఎవరైనా చనిపోయినట్లయితేడాటాను తీసుకొచ్చి మునిసిపల్ వార్డు ఆఫీసర్లకు ఇవ్వాలన్నారు. బిఎల్ఓలతో సమగ్ర కుటుంబ సర్వే చెయించారని డబ్బులు ఇవ్వలేదని, స్లిప్పుల పంపిణి కైనా డబ్బులు ఇవ్వాలని అంగన్వాడీ టీచర్ల యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొందు పార్వతి కోరగా చెల్లిస్తామని కమీషనర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాస్టర్ ట్రైనర్లు బాలు, జి.కోటయ్య మెప్మా టిఎంసి నోడల్ ఆఫీసర్ బక్కయ్య సి ఓ లు శ్రీనివాస్ వెంకటేశ్వర్లు ,సతీష్ ఝాన్సీ ,జానీ తదితరులు పాల్గొన్నారు.ద

## రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రౌడీయిజం, అరాచకాలు

### కేసీఆర్ పాలన లోనే అభివృద్ధి సాధ్యం



**సూర్యాపేట మేజర్ న్యూస్:** రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో సూర్యాపేట పట్టణంలో ఎలా ఉందో ప్రజలే గమనించి బి ఆర్ ఎస్ కు ఓటు వేయాలని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. బీజేపీ యువజన జిల్లా అధ్యక్షులు కట్కూరి కార్తీక్ రెడ్డి.. అలాగే కాంగ్రెస్ పార్టీ 27 వ వార్డు మాజీ కౌన్సిలర్, 17 వ వార్డు నుంచి కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ లో చేరారు. గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీష్ రెడ్డి. మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండాయే ఎగరాలన్నారు. అభివృద్ధి కెసిఆర్ తోనే సాధ్యమని ప్రజలకు అర్థమైందన్నారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి ప్రజలేప్పుడు మరువలేరు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అరాచకాలు చూస్తున్నారన్నారు. రౌడీయిజం, పందులు, దోమలు.. కాంగ్రెస్ పెంచి పోసిస్తుంది ఈ మూడేనని తెలిపారు. అందుకే ప్రజలు ఆలోచన చేసి బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఆనాడు 30 ఏండ్లు మూసి మురికి నీళ్లు తాగించింది కాంగ్రెస్సే కారణమన్నారు. ఎట్లున్న సూర్యాపేటను ఎట్లా అభివృద్ధి చేసినమో ప్రజలకు తెలుసన్నారు. పదేండ్లలో సూర్యాపేటలో ప్రశాంతతను పెంచుకున్నాం..రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అబి ,వృద్ధి కుంటుపడిందన్నారు. మళ్లీ బిఆర్ఎస్ కెసిఆర్ వస్తేనే అభివృద్ధి జరుగుతదని అర్థ మైంది..అందుకే కాంగ్రెస్,బీజేపీలనుంచి భారీగాబిఆర్ఎస్‌లో చేరుతున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు.

## బిజెపి ఇంటింటి ప్రచారం



**మోత్కూర్, మేజర్ న్యూస్:**మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రచారం నిర్వహించారు. ప్రధాన మంత్రి మోడీ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా, ఏనుగు జితేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు జి మధుసూదన్, పోచం సోమయ్య, సజ్జనం మనోహర్, పల్లపు సాయి, బద్దం విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా స్వామి అమ్మవార్ల చక్రస్నాన మహా ఘట్టం



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ః** యాదాద్రి అనుబంధ పాతగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు ఉదయం పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం ఆలయ కొనేరులో స్వామివారి చక్రస్నాన ఘట్టం వైభవంగా జరిగింది. ఆలయ కొనేరులో అర్చకులు స్వామి అమ్మవార్ల చక్రస్నాన మహాఘట్టంను కన్నుల పండువగా నిర్వహించారు. చక్రస్నాన మహాఘట్టానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తరించారు.పుష్కరిణి లో లక్ష్మీసమేతుడైన యాదాద్రీశుడు స్నానమాచరిస్తున్న సమయంలో భక్తుల జయజయ హర్షధ్వానాల మధ్య మార్మోగింది. “యాదాద్రివాసా, యాదగిరీశా, గోవిందా గోవిందా” అంటూ భక్తుల యాదాద్రి కొండ పెక్కటిల్లింది. ఈ వేడుకలో ఆలయ ఈవో జే భవాని శంకర్ ఐఏఎస్, బి. నరసింహమూర్తి, ఉప కార్యనిర్వాహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారి, పర్యవేక్షకులు, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక గంగమ్మ జాతర



**మిర్యాలగూడ (వేములపల్లి), మేజర్ న్యూస్:** తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక గంగమ్మ జాతర అని మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. వేములపల్లి మండలం బుగ్గ బాయిగూడెం సమీపంలో సోమవారం నిర్వహించిన గంగమ్మ జాతర లో మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగా దేవర జాతరకు వచ్చిన మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు లను బిఆర్ఎస్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, చిర్ర మల్లయ్య యాదవ్, వేములపల్లి గ్రామ సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు నాగవెల్లి శంకర్,అనిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి లు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

## అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామివారి కళ్యాణం

భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః



స్వయంభు శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది ఇట్టి మహోత్సవం కార్యక్రమంలో యాదగిరిగుట్ట దేవస్థానం నుండి పట్టు వస్త్రాలు స్వామివారి కి సమర్పించడం జరిగింది యాదగిరిగుట్ట దేవాలయ అర్చకులు స్వామివారి కళ్యాణం నిర్వహించారు ఈ కల్యాణం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య. కళ్లెం బాల నరసింహ గౌడ్ కాయతి వెంకట్ రెడ్డి పాల్త్య హనుమాన్. ఆకుల నరసింహారావు దవ్వూరి అనంతప్ప.మల్లేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం
3 ఫిబ్రవరి 2026

# లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి

## ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి: డీవైఎఫ్ఐ పిలుపు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కార్పొరేట్ శక్తులకు మేలు చేసేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక 'లేబర్ కోడ్స్'ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, సీఐటీయూ తదితర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ నెల 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, రైతులు, యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) మేడ్చల్ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ సమ్మెకు మద్దతుగా సోమవారం జిల్లా నాయకులు చైతన్య రెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేశారు. లేబర్ కోడ్స్ అమలులోకి వస్తే దేశం మళ్లీ బానిస వ్యవస్థ వైపు నడిచే ప్రమాదం ఉందని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ చట్టాల ద్వారా యాజమాన్యానికి కార్మికులను ఇష్టానుసారంగా నియమించుకునే, తొలగించే అధికారం లభిస్తుందని, ఫలితంగా శాశ్వత ఉద్యోగాలు తగ్గి కాంట్రాక్ట్, క్యాజువల్ ఉద్యోగాలు పెరుగుతాయని పేర్కొన్నారు. దీంతో కోట్లాది మంది కార్మికులు ఉద్యోగ భద్రత కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త చట్టాల ప్రకారం రోజుకు 8 గంటల బదులు 12 గంటల వరకు పని చేయించే అవకాశం ఉండటంతో కార్మికుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని, అదనపు పని చేసినా సరైన ఓవర్‌టైమ్ వేతనం ఉండదని విమర్శించారు. ఇది కార్మికుల కుటుంబ, సామాజిక జీవనాన్ని కూడా దెబ్బతీస్తుందని తెలిపారు. ట్రేడ్ యూనియన్ల హక్కులను హరిస్తూ, సమ్మెకు ముందస్తు నోటీసులు, అనుమతులు తప్పనిసరి చేయడం ద్వారా సంఘటిత పోరాటాలను అణిచివేయాలనే కుట్ర ఈ చట్టాల్లో స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించారు. అలాగే ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాట్యుటీ వంటి సామాజిక భద్రతా పథకాలు బలహీనపడతాయని, ముఖ్యంగా అసంఘటిత రంగ కార్మికులు ఎలాంటి రక్షణ లేకుండా మిగిలిపోతారని తెలిపారు. లేబర్ కోడ్స్ వల్ల లాభపడేది కేవలం కార్పొరేట్ సంస్థలేనని, నష్టపోయేది దేశ సంపదను సృష్టించే కార్మిక వర్గమేనని డీవైఎఫ్ఐ స్పష్టం చేసింది. ఇది కేవలం కార్మికుల సమస్య మాత్రమే కాదని, ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడిగా ప్రజలు భావించాలని, లేబర్ కోడ్స్ రద్దయ్యే వరకు పోరాటం ఆగదని ప్రకటించారు. ఈ నెల 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను కార్మికులు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వైభవంగా జాన్సన్ గ్రామర్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : నగరంలోని జాన్సన్ గ్రామర్ స్కూల్ ఎల్.బి. నగర్ మరియు కుంట్లూర్ శాఖల వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. "రైజ్ – మీలోని అంతర్గత శక్తిని మేల్కొల్పండి" అనే నినాదంతో నిర్వహించిన ఈ వేడుక విద్యార్థుల ప్రతిభకు అద్దం పట్టింది. ప్రార్థనా గీతంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం, వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలను స్మరించుకుంటూ పాఠశాల గీతాలాపనతో ఎంతో ఉత్సాహంగా సాగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా భారతీయ పాఠశాల విద్యా ధ్రువీకరణ మండలి ప్రతినిధి డా. డేనియల్ గాడ్విన్ అధిష్టం హాజరయ్యారు. గౌరవ అతిథులుగా పాఠశాల చైర్మన్ డా. బి. మల్లికార్జున రావు, ప్రిన్సిపల్ అనిల్ ఇజ్రాయెల్ పాల్గొన్నారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తులుగా ఎదగాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వామి వివేకానంద బోధనలు నేటి తరానికి ఎంత అవసరమో వివరిస్తూ విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. రతన్ టాటా, ఏ.పి.జే. అబ్దుల్ కలాం, దశరథ్ మాంఝీ వంటి మహానుభావుల జీవిత గాథలను ప్రేరణాత్మక నాటికల ద్వారా విద్యార్థులు ప్రదర్శించారు. హృదయాన్ని తాకే ప్రసంగాలు, లయబద్ధమైన నృత్యాలతో విద్యార్థులు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. చివరిగా, వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలను అందజేశారు. విద్యా రంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అకడమిక్ ఎక్సలెన్స్ అవార్డులు, జాతీయ స్థాయి క్రీడల్లో రాణించిన 13 మంది విద్యార్థులకు క్రీడా పురస్కారాలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ వేడుక విద్యార్థులలో నూతన ఉత్సాహాన్ని, స్ఫూర్తిని నింపిందని పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది.

# కేంద్ర బడ్జెట్ 2026 పాడి రైతులకు మహర్దశ



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన 2026 బడ్జెట్ భారతదేశ డైరీ మరియు పశుసంవర్ధక రంగాలలో ఒక చారిత్రాత్మక మార్పుకు నాంది పలికేలా ఉందని హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, వ్యవసాయ రంగ స్థూల విలువ జోడింపులో 30 శాతం వాటా కలిగిన పాల ఉత్పత్తి రంగానికి ఈ బడ్జెట్ పెద్దపీట వేసిందని ఆమె పేర్కొన్నారు. తాము బడ్జెట్ కంటే ముందు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పలు కీలక అంశాలను కేంద్రం పరిగణనలోకి తీసుకోవడం శుభపరిణామమని కొనియాడారు. పశువైద్య రంగంలో ఉన్న సిబ్బంది కొరతను తీర్చేందుకు కొత్తగా పశువైద్య కళాశాలలు, ఆసుపత్రులు మరియు ప్రయోగశాలల ద్వారా 20,000 మంది నిపుణులను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించడం గొప్ప విషయమని బ్రాహ్మణి తెలిపారు. ప్రస్తుతం దేశంలో ఉన్న 68,000 మంది పశువైద్యుల సంఖ్యను 1.20 లక్షలకు పెంచాల్సిన అవసరం ఉందని, ఈ దిశగా ప్రభుత్వం వేసిన అడుగు పశువుల ఆరోగ్యం మరియు పాల దిగుబడిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ఈ మౌలిక సదుపాయాల కల్పన గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు ఎంతో మేలు చేస్తుందని ఆమె అన్నారు. ముఖ్యంగా పాడి రైతులకు రుణ ఆధారిత రాయితీలను పెంపొందించడం వల్ల పెట్టుబడులు పెరిగే అవకాశం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. హెరిటేజ్ ఫుడ్స్‌తో అనుబంధం కలిగి ఉన్న 3 లక్షల మందికి పైగా రైతులకు ఈ నిర్ణయం ఎంతో ఊరటనిస్తుందని పేర్కొన్నారు. తక్కువ వడ్డీకే రుణాలు అందడం వల్ల రైతులు ఆధునిక పశు సంవర్ధక పద్ధతులను అవలంబించడానికి, మెరుగైన పశువుల పోషణకు అవకాశం కలుగుతుందని, తద్వారా వారి ఆదాయం గణనీయంగా పెరుగుతుందని బ్రాహ్మణి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కేటాయించిన ఈ నిధులు క్షేత్రస్థాయిలో రైతులకు చేరేలా చేయడంలో తాము భాగస్వాములు కావడానికి సిద్ధంగా ఉన్నామని ఆమె తెలిపారు. ఈ బడ్జెట్ కేటాయింపులు భారత్‌ను ప్రపంచ డైరీ రంగంలో అగ్రగామిగా నిలబెట్టడమే కాకుండా, స్థిరమైన మరియు సమగ్ర వృద్ధికి బాటలు వేస్తాయని స్పష్టం చేశారు. ప్రభుత్వ దూరదృష్టితో కూడిన ఈ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా గ్రామీణ భారతం ఆర్థికంగా పురోగమిస్తుందని నారా బ్రాహ్మణి తన ప్రకటనలో పేర్కొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి జరగని న్యాయం

**రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్, ముత్యాల రవీందర్**



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఎప్పటిలాగే విద్య పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ఈ బడ్జెట్ లో కూడా స్పష్టంగా కనబడుతుంది. ప్రతీ కేంద్ర బడ్జెట్‌లోనూ విద్యా రంగానికి అన్యాయం జరుగుతున్నది. అంతర్జాతీయంగా నాలుగో ఆర్థిక శక్తిగా భారత్ ఎదిగిందని చెప్పుకుంటున్న మోడీ ప్రభుత్వం తమ 12 ఏళ్ల పాలనలో విద్యారంగానికి మాత్రం తగినమొత్తంలో కేటాయించడం లేదు. ఈ సంవత్సరం రూ. 53.5 లక్షల కోట్ల మొత్తం బడ్జెట్లో విద్యకు కేటాయించిన నిధులు కేవలం రూ. 1,39,289 కోట్లు మాత్రమే. ఇది మొత్తం బడ్జెట్లో 2.6 శాతం మాత్రమే! ఈ నిధులు గత ఆర్థిక సంవత్సర మొత్తం 50.65 లక్షల కోట్ల బడ్జెట్లో విద్యకు కేటాయించిన రూ. 1,28,650 కోట్లతో పోల్చినప్పుడు అంకెల్లో పెరిగినట్లు కనిపించినప్పటికీ మొత్తం బడ్జెట్లో ప్రగతిశీల పెరుగుదల లేదు. కొఠారి కమిషన్ సిఫార్సుల ప్రకారం 6% బడ్జెట్ కేటాయింపులు లేకుండా ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగాలు ఎన్ని చేసినా క్షేత్రస్థాయిలో పేద, మధ్యతరగతి ప్రజలకు విద్య అందని ద్రాక్షగానే మిగులుతుంది. బడ్జెట్లో కనీసం 6% కేటాయింపులు చేసినప్పుడే భారత్ అన్ని రంగాలలో వికసిస్తుందని టిపిటిఎఫ్ అదనపు కార్యదర్శి ముత్యాల రవీందర్ పేర్కొన్నారు.

# ఆయుష్షును పెంచే ఆయుర్వేద ఉత్పత్తులను వాడుదాం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మానవాళి ఆయుష్షుని పెంచేవి ఆయుర్వేద ఉత్పత్తులని వ్యాధుల నివారణకు వాడాలని చరకుడు ఆయుర్వేద ఫార్మసీ ప్రొప్రైటర్స్ కొండా మాధవి, శ్రీనివాస్ పండిట్ తెలిపారు. సోమవారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా వారు తయారు చేసిన ఆరు రకాల ఆయుర్వేద ఉత్పత్తులను విడుదల చేశారు. సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబరు మొగిలిపల్లి ఉపేందర్ గుప్తా, గురువులు బ్రహ్మాచారి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిట్టిబాబు నాయక్, డిసిసిబి మాజీ డైరెక్టర్ సజ్జల రవీందర్ రెడ్డి, తెలంగాణ జర్నలిస్టుల సంఘం జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ కీర్తి సంతోష్ రాజు, మూలికా పరిశోధకులు బోళ్ళ సుధాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యత, శుభ్రత, శాస్త్రీయత పద్ధతిలో ప్రకృతి సిద్ధ వనమూలికలతో మందులను తయారు చేసినట్లు తెలిపారు. వీటిని అందరూ వాడాలని తద్వారా ఆయుర్వేదం కాపాడబడుతుందని చెప్పారు. రాగి పాత్రతో ఆవు పాలతో శుద్ధి చేసిన ఈ ఆయుర్వేద ఉత్పత్తులు అన్ని రకాల వ్యాధులకు పనిచేస్తాయని అన్నారు. షుగర్, క్యాన్సర్, వ్యాధి నిరోధక బూస్టర్, వాత నిర్మూలన గుళికలు, గ్యాస్ ట్రబుల్, రక్తనాళాల శుద్ధి , మానని పుండ్లు, పైల్స్ వంటి వ్యాధుల ఉత్పత్తులను ఈ సందర్భంగా వారు విడుదల చేశారు. ప్రొప్రైటర్ కొండా మాధవి మాట్లాడుతూ తమకు బోడుప్పల్లో ప్రధాన శాఖ ఉన్నట్లుగా చెప్పారు. ప్రస్తుతం మిర్యాలగూడలో తయారీ కేంద్రాన్ని ప్రారంభించి అక్కడి పెద్దల సహకారంతో ప్రజలకు ఆయుర్వేద ఉత్పత్తులను అందిస్తున్నట్లుగా వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రొప్రైటర్లు అతిథులను ఘనంగా సత్కరించారు.

# కమలమ్మ ఇక లేరు!

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : యాదగిరిగుట్ట ప్రధానార్చకుడిగా పనిచేసిన దివంగత అచ్చి వేణుగోపాలచారి సతీమణి కమలమ్మ 95 అంత్యక్రియలు సోమవారం బని సిలాల్ పేట హిందూ స్మశాన వాటికలో ముగిశాయి. చిక్కడపల్లి వివేక్ నగర్ లోని స్వగృహం నుంచి కమలమ్మ భౌతికాయని వైకుంఠ రతంలో తీసుకెళ్లి కమలమ్మ కుమారుడు నరహరి అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలలో సికింద్రాబాద్ మాధవ్ నర్సింగ్ హోమ్ డైరెక్టర్ మోహనా చారి, ఆర్చి నర్సింగ్ హోమ్ డైరెక్టర్ యాదగిరి చారి, డాక్టర్ మితేష్, డాక్టర్ శ్రీనివాస్ చారి, డాక్టర్లు, జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి, ప్రముఖ జర్నలిస్ట్ చిలుకూరి అఖిలేష్, సమర్థ అసోసియేట్ డైరెక్టర్ వాసుదేవ్, తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ సమస్యలు పరిష్కరించండి

## హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ బీఎండీకి వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ వినతి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ (2873) యూనియన్ అధ్యక్షులుజి. రాంబాబు యాదవ్ , ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మయ్య యూనియన్ కార్యవర్గ సభ్యులు హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ బీ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి దీర్ఘకాలం నుండి పెండింగ్‌లో ఉన్న సమస్యలు, డిమాండ్స్ మరియూ గ్రేవాన్సీస్ బోర్డు పరిధిలో పెండింగ్ లో ఉన్నవిషయాలపై వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా కుట్టు ఛార్జీలతో కూడిన యూనిఫాం వస్త్రం మంజూరు చేయాలని, బోర్డు ఏర్పాటు , డే క్యాష్ ఇన్సెంటివ్ అన్ని ఉద్యోగులకు అందించాలని కోరారు. బస్‌పాస్ ఛార్జీలు మరియు కన్వేయన్స్ ఛార్జీల పెంపు , బోర్డు కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న బదిలీ దరఖాస్తు లను పరిశీలన చేయండని, బోర్డు కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల ద్వారా ఖాళీ అయిన పోస్టు లు నింపాలని కోరారు. అంతే కాకుండా టెక్నికల్ ఆఫీసర్, జూనియర్ టెక్నికల్ఆఫీసర్ (అన్ని శాఖలు), జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ ,అసిస్టెంట్ (పి?ఎ)/(ఎఫ్?ఎ) పోస్టులను భర్తీ చేయడానికి సరైన చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హత కలిగిన ఉద్యోగులతో వాటర్ ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్లలో కొంతమంది సిబ్బందిని తిరిగి నియమించాలన్నారు. వారు వివరించిన విషయాల పై మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, డైరెక్టర్ పర్సనల్ కి ఫైల్ మూవ్మెంట్ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఎండీని కలిసిన వారిలో యూనియన్ అసోసియేట్ అధ్యక్షులు జి. లక్ష్మీనారాయణ, మేడ్చల్ శ్రీనివాస్ , చీఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ జమీల్ అహ్మద్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ కొకపేట జంగయ్య, రాంచంద్రం రెడ్డి, జి. వెంకటేష్ యాదవ్ ఉన్నారు.

# నిరుపేదలకు కొండంత అండ జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్

▶▶ పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి రూ.21వేల ఆర్థిక సహాయం, మేనమామ కానుకగా పట్టుచీర ▶▶ ట్రస్ట్ ద్వారా నిత్యాన్నదానంతో పేదలు,బాటసారులు,అనాథల కడుపు నింపుతున్న దశరథ్‌నాయక్ ▶▶ మండల వ్యాప్తంగా అనుకోని విధంగా మృతిచెందిన, ప్రమాదాలకు గురైన పేదలకు ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటున్న దశరథ్‌నాయక్‌కు అన్నివర్గాల జేజేలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02): పక్కింటి వారు కష్టాలో ఉంటే సైతం పట్టించుకోని వారు ఉన్న ఈ రోజుల్లో ఆపదలో ఉన్న అభాగ్యులు, పేదలకు కొండంత అండగా తానున్నానని ఆర్థిక తోడ్పాటు, మనోధైర్యంతో చేయూతనందించి ఆదుకుంటున్నారు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, కడ్తాల్ మాజీ జడ్పిటిసి, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్. సామాన్య గిరిజన కుటుంబంలో జన్మించి చిన్నతనం నుండే పేదల కష్టాలు, ఇబ్బందులను కళ్ళారా చూసిన ఆయన కడ్తాల్ మండల వ్యాప్తంగా గ్రామాలు, తాండాల పేదలు ఎవరైనా ఆపదలో ఉంటే రాజకీయాలు, కులమతాలకు అతీతంగా ఆర్థిక సహాయాలు అందజేస్తూనే నిరుపేదల ఆడబిడ్డల వివాహాలకు 21వేల రూపాయల ఆర్థిక తోడ్పాటునందించి మేనమామ కానుకగా పట్టుచీర అందించి పేదల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్‌నాయక్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తనకు రాజకీయాలు ముఖ్యం కాదని, చిన్నతనంలోనే అకాల మరణం పొందిన తన కుమారుడు దివంగత రాధాకృష్ణ స్మారకార్థం ఏర్పాటుచేసిన రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదలకు సేవ చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి పేదలందరికి అండగా ఉంటానని తెలిపారు. కడ్తాల్ మండల కేంద్రానికి వివిధ పనులపై వచ్చిపోయే బాటసారులు, పేదలు, అనాథల కడుపు నింపాలన్న లక్ష్యంతో తన నివాసంలో నిత్యం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు.



### మృతుడి కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహాయం

కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో జంబుల బావితాండకు చెందిన కొర్ర గుండియా గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి మృతిచెందాడు. ఈ మేరకు అన్మాస్‌పల్లి సర్పంచ్ శీనునాయక్ ద్వారా విషయం తెలుసుకున్న రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, లంబాడ హక్కులపోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ సోమవారం జంబులబావితాండకు చేరుకొని కొర్ర గుండియా మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబీకులను ఓదార్చి అధైర్యపడవద్దని అండగాతామున్నామని ధైర్యం చెప్పి తన ట్రస్ట్ ద్వారా తక్షణసహాయంగా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా స్థానిక సర్పంచ్ శ్రీనునాయక్ మృతుడి కుటుంబీకులకు 2వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సేవ్యానాయక్, ప్రియా రమేష్, ఉప సర్పంచ్ మహేష్ యాదవ్, వార్డు సభ్యులు దేవుల నాయక్, ప్రశాంత్, జగన్‌గౌడ్, రేణుక శివ, శాంతి, కృష్ణ, మల్లేష్, నాయకులు కుమార్ గౌడ్, పాండు, రమేష్, ప్రేమ్, రామకృష్ణ, సక్రు, శివ, శీను, జగన్, చందు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాలి

★ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములు



కందుకూరు, మేజర్‌న్యూస్( పిబ్రవరి 02): గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ,రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు అన్నారు.కందుకూరు మండలం పులిమామిడి పరిధిలో చీకటి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఎడ్ల పందాలను ప్రారంభించారు.శ్రీరాములుకు స్థానిక సర్పంచ్ ఎంబడి రమేష్, పాలక వర్గం ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈసందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.. దేవాలయాలలో ఉత్సవాలు భక్తితో పాటు, ఆహ్లాద వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ పాపగల్ల రాములు, వారు సభ్యులు, అనురాధ, రవి, వెంకటయ్య,మల్లేష్ , మహేష్,అంజయ్యయాదవ్, మల్లేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ వెంకటచారీ, ప్రవీణ్, సాయి బూత్ అధ్యక్షులు బండ నగేష్, మహేష్,బీజేపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# వైభవంగా రేణుక ఎల్లమ్మ తల్లి, మల్లన్న స్వామి కళ్యాణోత్సవం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బౌరంపేట్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం, మల్లన్న స్వామి కళ్యాణం జాతర మహోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ జాతరకు ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రేణుక ఎల్లమ్మ తల్లి, మల్లన్న స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి, మల్లన్న స్వామి ఆశీస్సులు, దీవెనలు నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి సంప్రదాయ పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలు, ప్రజల మధ్య ఐక్యతను మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పద్మా రెడ్డి, వెంకటేష్ యాదవ్, యాదవ రెడ్డి, నాగరాజ్ యాదవ్, మల్లేష్ ముదిరాజ్, బల్వంత్ రెడ్డి, జంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ పీసరి కృష్ణారెడ్డి, బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, కూన రఘు, ప్రభాకర్ రెడ్డి, జైరాం తదితర నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బీఎస్ఎన్ఎల్‌తో వయాశాట్ జట్టు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : డైరెక్ట్ టు డివైజ్ సేవలు అందించే దిశగా ప్రభుత్వ రంగ దిగ్గజం బీఎస్ఎన్ఎల్ తో కలిసి పని చేస్తున్నట్లు అంతర్జాతీయ శాటిలైట్ కమ్యూనికేషన్ సేవల సంస్థ వయాశాట్ ఇండియా ఎండీ గౌతమ్ శర్మ తెలిపారు. భారత్‌లో మూడు దశాబ్దాలుగా కార్యకలాపాలు సాగిస్తున్నట్లు తెలిపారు. దేశీయంగా డిఫెన్స్ , ఏవియేషన్ మార్కెట్‌లో భారీగా అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవడం పై మరింతగా దృష్టి పెడుతున్నామని వివరించారు. భారత్‌లో తమకు నాలుగు గ్రౌండ్ స్టేషన్‌లు ఉన్నాయని, హైదరాబాద్, చెన్నైలోని ఇంజనీరింగ్ కేంద్రాలు కలిపి సుమారు 350 మంది సిబ్బంది ఉన్నారని గౌతమ్ శర్మ పేర్కొన్నారు. గ్లోబల్ కార్యకలాపాల్లో వారి పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. భారతీయ నేవీ శాట్ కామ్ వ్యవస్థను ఆధునీకరించేందుకు వయాశాట్ తో బీఎస్ఎన్ఎల్ ఒప్పందం కుదుర్చుకుందని వెల్లడించారు. ప్రస్తుతం అంతర్జాతీయంగా 60కి పైగా విమానయాన సంస్థలకు సంబంధించి రోజుకు సుమారు 14 వేల విమానాల్లో ఇన్‌ఫ్లయిట్ కనెక్టివిటీ సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. కాగా తాజాగా శాటిలైట్ కమ్యూనికేషన్స్ కంపెనీ వయాశాట్ మరియు ప్రభుత్వ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ కలిసి భారతదేశంలో విప్లవాత్మకమైన మార్పుల కోసం ఒప్పందం కుదుర్చుకొనడం ద్వారా ఈ భాగస్వామ్యం ముఖ్యంగా డైరెక్ట్-టు-డివైస్ (డీ2డీ ) కనెక్టివిటీ, డ్రోన్ టెక్నాలజీ మరియు సముద్ర రక్షణ వ్యవస్థలను ఆధునీకరించడంపై దృష్టి పెడుతుంది.

# రైతులకు యూరియాను పారదర్శకంగా అందించేదుకే ఆన్‌లైన్ విద్యానం..

▶▶ మండల వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్‌కుమార్..

▶▶ యూరియా కొనుగొలు కేంద్రాన్ని పరిశీలిన....

ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 02) : రైతులకు యూరియాను పారదర్శకంగా, సమర్ధవంతంగా అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం యూరియాను ఆన్‌లైన్‌లో క్రయవిక్రయాలు చేపట్టినట్లు మండల వ్యవసాయశాఖ అధికారి నిశాంత్‌కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని యూరియా దుకాణాన్ని పరిశీలించారు. ఈ సంధర్భంగా నిశాంత్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతు యూరియాను సెల్ ఫోన్‌లోనే ప్రత్యేక యాప్ ద్వార స్తాక్ వివరాలతోపాటు కొనుగోలు చేసేందుకు ముందస్తుగా బుకింగ్ చేసుకోవచ్చు అని తెలిపారు. యూరియా కొనుగోలు సమయంలో దుకాణాల వద్దకాని పీఏసీ కేంద్రాల వద్ద కాని రైతులు క్యూలైన్‌లో నిలబడి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రభుత్వం గమనించి ఫర్టిలైజర్ యాప్‌ను రూపొందించిందని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికే టికెట్ ఇవ్వాలి

**వార్డు ప్రజల పూర్తి మద్దతు నాకుంది**
**వర్గ పోరు వల్ల కష్టపడ్డ వాళ్లకు టికెట్ రావడం లేదు**
**బి ఫామ్ రాకపోతే ఆత్మహత్య చేసుకుంటానని పెట్రోల్ పోసుకున్న కోడి శివ**



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి టికెట్లు ఇవ్వాలని 25 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కోడి శివ యాదవ్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట టికెట్టు రాలేదు అన్న బాధతో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డ కోడి శివ. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గత పది సంవత్సరాల నుండి జాబు ను, వ్యవసాయాన్ని వదులుకొని, కేవలం వార్డు ప్రజల కోసమే పనిచేశానని అన్నారు. గతంలో కౌన్సిలర్ ఎన్నికల అప్పుడు బీ ఫామ్ ఇచ్చినట్టే ఇచ్చి వేరే వాళ్ళకి ఇచ్చారని అయినా కానీ జెండాను వదలలేదని అన్నారు. ఈరోజు దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఉంటే మొదటి టికెట్ నాకే ఇచ్చేవారని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ వర్గ పోరు వలన కష్టపడ్డ వాళ్లకు టికెట్ రావడం లేదని అన్నారు. ఇంతమంది జనాలు నాకోసం రావడానికి కారణం ప్రతి ఇంటి సమస్యను నా ఇంటి సమస్య లాగానే అనుకొని పనిచేశానని అందుకే ఈరోజు ఇంతమంది జనాలు నాకోసం వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మోర శబరి, చెంచల వెంకన్న, నాగరాజ్, వెంకటేష్, నక్క మణి, మహేష్, శేఖర్, సంపత్, హరీష్, అయ్యప్ప, గణేష్, విజయ్, సాయి, నవీన్, సురేష్, నర్సమ్మ, పద్మ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ టికెట్ స్థానికులకే ఇవ్వాలి



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ టికెట్ స్థానిక నాయకులకే ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నుంచి ఆ వార్డు కౌన్సిలర్లుగా నామినేషన్ వేసిన సీనియర్ నాయకులు దైద రవి, బండ్ల రవికుమార్, పిడమర్తి ఉపేందర్ లు అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఏడవ వార్డులో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తాము గత 30 సంవత్సరాలుగా వార్డులో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసామన్నారు. అలాగే ప్రభుత్వం నుంచి గత రెండేళ్లుగా అందుతున్న సంక్షేమ పథకాలను వార్డులోని ప్రజలకు అందిస్తూ అందరికీ అందుబాటులోఉండి పని చేస్తున్నామన్నారు. ప్రస్తుతం కౌన్సిలర్ అభ్యర్థులుగా తమను కాదని వేరే వార్డుకు చెందిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలనుకోవడం తగదన్నారు. ఈ వార్డులో గత 40 సంవత్సరాలుగా పోటీ చేసిన వారంతా స్థానికులేనని తెలిపారు. ప్రస్తుతం స్థానికులను కాదని వేరే వార్డుకు చెందిన వారికి పార్టీ టికెట్ ఇస్తే పార్టీ బలహీనపడి అభ్యర్థి ఓటమి చెందే అవకాశం ఉందన్నారు.గత మున్సిపల్ ఎన్నికల్లో సైతం తాము టికెట్కోసం ప్రయత్నించామనిఅప్పటి నాయకత్వం బీరువోలు శేఖర్ రెడ్డికి టికెట్ ఇవ్వగా తామంతా సహకరించి గెలిపించుకున్నామన్నారు. గత 30 ఏళ్లుగా పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులను, కౌన్సిలర్ బరిలో ఉండాలనుకున్న తమను సంప్రదించకుండా వేరే వార్డుకు చెందిన వారికి టికెట్ ఇస్తే ఊరుకునేది లేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకత్వం ఎవరి బలబలాలు ఏమిటో తెలుసుకొని ఏ అభ్యర్థి అయితే విజయం సొంతం అవుతుందో గ్రహించి పార్టీ టికెట్ ను కేటాయించాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో వార్డుకు చెందిన పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హిందూ దేవాలయ పరిరక్షణ సమితి సమావేశం ఏర్పాటు



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప గుడి దేవస్థానం ప్రాంగణంలో హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి సంగపాక రాంబాబు, నకిరేకల్ నియోజకవర్గం కన్వీనర్ గా నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బొడ్డుపల్లి శివను సోమవారం నాడు నియమించారు. బొడ్డుపల్లి శివ అనంతరం ఆయనమాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బొడ్డుపల్లి ఉమేష్ మరియు రాష్ట్ర జిల్లా నాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతు నకిరేకల్ నియోజకవర్గ దేవాలయాలకు, గోమాత పరిరక్షణకు తన శక్తివంత నలేకుండా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాడోజు శివాజీ, రాజేష్, తరుణ్, బండారు చందు, బొడ్డుపల్లి మహేష్, నాగార్జున, శ్రీధర్, శంకర్, దామునూరు వంశీ, రాధారపు నందు, ప్రజ్ఞా పురంసాయి, బొడ్డుపల్లి మధు, సింహాద్రి, మహేందర్, ఓర్సు విజయ్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థికి గట్టి పోటీ

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్, బి ర్ ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించాయి. నేరేడుచర్ల మున్సిపల్ స్థానాన్ని జనరల్ రిజర్వేషన్ గా ప్రకటించడంతో గట్టి పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో నేరేడుచర్లలో మొత్తం 15 స్థానాలకు గాను కేవలం మూడు స్థానాలే జనరల్ రిజర్వేషన్ రాగా మూడు స్థానాలు గట్టి పోటీ నెలకొంది.బిఆర్ఎస్ పార్టీ నుంచి చైర్మన్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న దొండపాటి అప్పిరెడ్డి మూడవ వార్డు నుంచి పోటీకి నిలబడగా గెలుపు సునాయాసమే అనుకున్న ప్రస్తుతం అదే ఎక్కువగా ఉండి గత పాలక మండలి లో రెండు సంవత్సరాలు చైర్మన్ అభ్యర్థిగా ఉన్న బచ్చల కూరి ప్రకాష్ మంత్రి ఉత్తమ ఆశీస్సులతో బరిలోకి దిగుతుండగా పోటీ రసవత్తమైంది. అప్పిరెడ్డి సామాజిక వర్గం రెడ్డి కాగా , ప్రకాష్ దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకుడు దీనికి తోడు సామ్యూడిగా గతంలో చేసిన పనులకు గుర్తింపు గల నేతగా ఉండడంతో గట్టి పోటీ ఉండదనుకున్న స్థానంలో సైతం టిఆర్ఎస్ కు కష్టకాలం ఎదురుగా పోతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## కిట్స్ మహిళా కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్డు లో ఉన్న కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం హైదరాబాద్ లోని ప్రముఖ కోర్ కంపెనీ సంగ్లారే ఆధ్వర్యంలోప్రాంగణఎంపికలు నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. సంగ్లారే టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ హ్యూమన్ రిసోర్స్ ప్రతినిధిలు నాని బాబు, సౌమ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంగణ ఎంపిక లలో కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల బీటెక్ విద్యార్థి నులు 33మంది, డిప్లొమా విద్యార్థి నులు 7గురు ఎంపిక అయినట్లు తెలిపారు .ఎంపిక అయిన విద్యార్థి నుల కు వార్షిక వేతనం 4,00,000 రూపాయలు ఉంటుందని కంపెనీ మానవ వనరుల అధికారులు నాని బాబు, సౌమ్య తెలిపారు. ప్రాంగణ ఎంపికలకు ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళ పల్లి గాంధీ, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు,టీపీవో పుష్ప లత, అధ్యాపకులు అభినందించారు.పరస్పర సహాకారం, సమన్వయం తో పని చేయాలనీ సూచించారు.మంత్రి ఉత్తమ్ సహాకారం తో కోదాడ ను అభివృద్ధి లో అగ్ర స్థానంలో నిలుపుతా అన్నారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయల నిధులు తెచ్చా అన్నారు. ప్రత్యర్థుల ప్రలోభాలకు గానీ,మోస పూరిత, అసత్య ప్రచారాలు తిప్పి కొట్టాలన్నారు. 31వ వార్డు లో పరిపాలన అనుభవం, కష్ట పడే మనస్తత్వం ఉన్న ఎర్నేని వెంకట్ రత్నం బాబు సతీమణి కుసుమ బాబు ను గెలిపించాలన్నారు. బరిలో ఉన్న అభ్యర్థులు వార్డు లోని నాయకుల ను కార్యకర్తల్ని సమన్వయం చేసుకొని ప్రతి ఓటర్ కలిసి ఓటు అభ్యర్థించాలన్నారు.ప్రతి ఓటు విలువైనదే అన్నారు. ఎన్నికల లో నిర్లక్ష్యం వహించ వద్దన్నారు. ఎన్నికల ప్రచారం లో ప్రతిఒక్కరు దూసుక వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు తిపిరిశెట్టి సుశీల రాజు, యాదా సుధాకర్, పట్టణ నాయకులు, స్థానిక వార్డు నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీవారి జాల వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం...!!

**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్:**



నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం గోపాలయిపల్లి సమీపంలోని కొండ పై వెలసిన ప్రసిద్ధ శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించి రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా వేద మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారి కల్యాణోత్సవం వేలాదిమంది భక్తుల సమక్షంలో ఆదివారం జరిగింది. ఈ కళ్యాణోత్సవానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. సాధారణంగావార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా పౌర్ణమి రోజున ఈ కళ్యాణ మహోత్సవం జరుగుతుంది. భక్తులు ప్రత్యేక కళ్యాణ్ తిలకించేందుకు నల్లగొండ చుట్టుపక్కల జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. దేవస్థానముందు కోనేరు ఉంటుంది కోనేరు నీటికి చాలా ప్రాముఖ్యత ఉంది వ్యవసాయ పంట పోలాలకు మంచి ఔషధంగా పనిచేస్తుందని భక్తుల విశ్వాసంగా చెప్పుకుంటారు. కొండ పైన ఉండే ఈ క్షేత్రాన్ని దర్శించడం ఒక అద్భుతమైన ఆధ్యాత్మిక అనుభవం. కొండపైకి విశాలమైన రోడ్డు మార్గం కలిగి ఉంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య గోపాలపల్లి సర్పంచ్, మచ్చ జయసుధ ముత్యాలు, జేరిపోతుల భరత్ గౌడ్ ప్రజ్ఞాపురం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు



బీబీనగర్,మేజర్,న్యూస్: మండలంలోని గొల్లగూడెం గ్రామంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ సోమవారం స్వామి వారి కళ్యాణం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాధవి కుమార్ యాదవ్,ఉపసర్పంచ్ యాస బాలకృష్ణ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్,రమేష్ యాదవ్,వార్డ్ సభ్యులు నరహరి,వెంకటేష్, సత్యనారాయణ, మహేందర్ రెడ్డి,వినోద్ నాయక్,పల్ల భాస్కర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు జశ్వంత్ రెడ్డి,దేశం విజయ్, చందు యాదవ్,సాయి తదితరులు పాల్గొన్నారు.